విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | ఆదివారం 13 అక్టోబర్ 2024 | పేజీలు : 4 వేల : 2.00

## దసరాను కొండారెడ్డిపల్లిలో జరుపుకుంటున్న రేవంత్ రెడ్డి



**మన వార్త** దసరా పండుగ రోజున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంతూరికి వెళ్లారు. సీఎం హోదాలో తొలిసారిగా నాగర్ కర్నూలు జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లికి విచ్చేశారు.ప్రతి సంవత్సరం విజయదశమి పండుగను రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలోనే జరుపుకుంటారు. ఈసారి సీఎంగా సొంతూరిలో వేడుకలు జరుపుకుంటుండడం విశేషం. కాగా, రేవంత్ రెడ్డికి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. తన పర్యటన సందర్భంగా రేవంత్ రెడ్డి నూతన పంచాయతీ భవనం, వెటర్నరీ హాస్పిటల్, అమర జవాను యాదయ్య మెమోరియల్ లైబ్రరీ, బీసీ సామాజిక భవనాలను ప్రారంభించారు. సీఎం రాక నేపథ్యంలో అధికారులు కొండారెడ్డిపల్లిలో భారీగా ఏర్పాట్లు చేశారు.

# ఎల్లమ్మ తల్లి దేవాలయంలో
## మంత్రి పొన్నం ప్రభాకర్‌దర్శించుకొని ప్రత్యేక పూజలు




**మన వార్త** దసరా పండుగ సందర్భంగా పలు దేవాలయాలు కిటకిటలాడుతున్నాయి. వీఐపీలు అమ్మవారిని దర్శించుకుంటున్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎల్లమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారిని మంత్రి పొన్నం ప్రభాకర్‌దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ప్రజలందరూ క్షేమంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు, ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు డ్రైవ్? చేయమని.. ట్రాఫిక రూల్స్? పాటించాలని ఎల్లమ్మ తల్లి దేవాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్.. స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు.సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈ విజయదశమి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. సామాజిక, రాజకీయ,ఆర్థిక సర్వే కోసం రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 18 విడుదల చేసిందని తెలినారు. దేశానికే రోల్? మోడల్? గా ఉండేలా .. ఈ సర్వే 90 రోజుల పాటు ఈ కొనసాగుతుందని తెలిపారు. బీసీ కులగణన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని. దీనికి అందరూ సహకరించాలని కోరారు.

# శమీ పూజలో హరీశ్ రావు



**మన వార్త** విజయదశమి దసరా పర్వదినం సందర్భంగా సిద్దిపేటలోని శ్రీ ఉమాపార్వతీ సమేత కోటిలింగేశ్వర స్వామి దేవాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు శమీ పూజలో పాల్గొన్నారు.కోటిలింగేశ్వర స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుని ప్రార్థించారు.

## జవాన్లతో కలిసి ఆయుధపూజ చేసిన రాజ్‌నాథ్ సింగ్



**మన వార్త** దేశవ్యాప్తంగా విజయదశమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డార్జిలింగ్ లోని శుక్నా కంటోన్మెంట్‌లో శనివారంనాడు భారత జవాన్లతో కలిసి ఈ వేడుకల్లో పాల్గొన్నారు.ఆయుధ పూజ చేసి వీరజవాన్లకు తిలకం దిద్దారు. జవాన్లకు, వారి కుటుంబాలకు విజయ దశమి శుక్షాకాంక్షలు తెలిపారు. వారిలో ఒకడిగా విజయదశమి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు."శస్త్రపూజను ఎంతో శ్రద్ధాభక్తులతో జరుపుకొనే కొద్ది దేశాల్లో భారతదేశం ఒకటి. మన ఆరాధ్యదైవాలను పూజించేటప్పుడు శస్త్రపూజ చేయడం మన సంప్రదాయం. దేశంలోని ప్రొఫెషనల్స్ అంతా ఏడాదికి ఒకసారి తమ పనిముట్లను పూజించడం మనం చూస్తుంటాం. దీపావళి, వసంత పంచమి రోజున విద్యార్థులు ఇంక్, పుస్తకాలకు పూజలు చేస్తారు. సంగీత విద్వాంసులు తమ వాయిద్యాలకు పూజు చేస్తారు. దేశంలోని అనేక కుటుంబాలు వ్యవసాయ సంబంధిత కుటుంబాలు ఉన్నాయి. శస్త్రపూజ అంటే కేవలం వాటిని పూజించడమే కాదు, పని పట్ల మనకున్న గౌరవాన్ని చాటుకోవడం కూడా అవుతుంది" అని రాజ్‌నాథ్ అన్నారు.ఏళ్ల తరబడి జవాన్లు ఆయుధపూజ చేయడం సంప్రదాయంగా వస్తోందని, ఈరోజు విజయానికి సంకేతమని, శ్రీరాముడు రావణుని సంహరించిన రోజని అన్నారు. ఇది కేవల విజయం కాదు, మానవతావాదాన్ని దక్కిన విజయమని అన్నారు. శ్రీరాముని లక్షణాలు మన జవాన్లలో తాను చూశానని, ఈ రోజు వరకూ మన సంస్కృతిని అవమానించినప్పుడు మాత్రమే భారతదేశం ఇతర దేశాలపై దాడి జరిపిందని, విద్వేషం కారణంగా ఎన్నడూ దాడులు చేయలేదని అన్నారు. దేశ ప్రయోజనాలకు ఎలాంటి విఘాతం కలిగినా ఎలాంటి పెద్ద చర్య తీసుకోవడానికైనా వెనుకాడేది లేదని, దేశ ప్రజలకు తాను భరోసా ఇస్తున్నానని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి పరిస్థితులు ఉన్నప్పటికీ జవాన్ల ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకైనా సర్వసన్నద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. విజయదశమి సందర్భంగా అందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు.

# దసరా పర్వదినాన ప్రయాణీకుల పరేషాన్
## గంటలకొద్దీ రోడ్లపై కుటుంబంతో పడిగాపులు



**మన వార్త** తెలంగాణ ఏర్పడిన తర్వాత గడిచిన పదేళ్లలో దసరా పండుగ వేళ ప్రయాణికులు ఎప్పుడూ ఇబ్బంది పడలేదు. గత కేసీఆర్ ప్రభుత్వం దసరా పండుగ వేళ ముందస్తు చర్యలు తీసుకునేది. ప్రయాణికుల సంఖ్యను అంచనా వేసి ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచి అదనంగా బస్సులను నడిపేది. దాంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా హైదరాబాద్, వరంగల్ తదితర ప్రాంతాల నుంచి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లోని వివిధ ప్రాంతాలకు ప్రజల ప్రయాణం సాఫీగా జరిగేది. కానీ.. ఈ ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్టీసీ యాజమాన్యం సరైన ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. స్పెషల్ బస్సుల్లో ఎక్కువగా రిజర్వేషన్లే ఉండడం వల్ల సీట్లు దొరకడం లేదని సామాన్యులు వాపోతున్నారు. గంటలకొద్దీ రోడ్లపై కుటుంబంతో పడిగాపులు కాసినా బస్సులు రావడం లేదని, వచ్చినా నిండుగా ఉండి ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.'మహాలక్ష్మి'తో మరిన్ని కష్టాలు.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 'మహాలక్ష్మి' పథకం పేరిట ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో బస్సులు కిక్కిరిస్తున్నాయి. ఈ పథకం వల్ల సాధారణ రోజుల్లోనే ప్రయాణం భారంగా ఉంటుందంటే పండుగ వేళ ఇక చుక్కలు కనిపిస్తున్నాయి. చిన్నపిల్లలు, వృద్ధులతో ప్రయాణం చేస్తున్న వారి పరిస్థితి మరీ దయనీయంగా ఉంది

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## వివాహమైన నెల నుంచే వేధింపులు
## సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని బలవన్మరణం




వివాహమైన 8 నెలలకే సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని బలవన్మరణానికి పాల్పడిన ఘటన కేపీహెచ్‌బీ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. ఎన్‌హెచ్‌వో వెంకటేశ్వరరావు, బాధిత మహిళ తండ్రి వివరాల ప్రకారం..మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలం, నందిపేటకు చెందిన సుప్రియారెడ్డి(26)ను అదే జిల్లా దేవరకద్ర మండలం లక్ష్మిపల్లికి చెందిన మద్దూరు రాఘవేందర్‌రెడ్డికి ఇచ్చి మార్చి 24న వివాహం చేశారు. ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు. కేపీహెచ్‌బీ ఠాణా పరిధి శంషీగూడలో ఉంటున్నారు. వివాహమైన నెల నుంచే రాఘవేందర్‌రెడ్డిని భార్యని వేధించసాగాడు.తాను చెప్పినట్టే వినాలని, ఆమె జీతం తన బ్యాంకు ఖాతాలోనే జమచేయాలని, ఇల్లు కట్టుకునేందుకు పుట్టింటి నుంచి 3 ఎకరాలు రాయించుకురావాలని సుప్రియను రాఘవేందర్‌రెడ్డి ఒత్తిడి చేయసాగాడు. ఇలా గొడవల్లో సాగుతోన్న రాఘవేందర్‌రెడ్డి–సుప్రియ సంసారంలో గురువారం రాత్రి తీవ్ర విషాదం చోటుచేసుకుంది. 11.30 గంటల సమయంలో సుప్రియ ఉరేసుకున్నట్లు పక్కింటి వారు ఆమె తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు. ఆ సమయంలో రాఘవేందర్‌రెడ్డి విధులకు వెళ్లాడు. తమ కుమార్తె రాత్రి 8 గంటల సమయంలో తమతో మాట్లాడిందని, ఆమె మృతిపై అనుమానం ఉన్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశామని సుప్రియరెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సాయిబాబా ఆలయంలో శమి పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**వేములవాడ, అక్టోబర్ 12 (మన వార్త ప్రతినిధి నందు రావు):** దసరా పర్వదినాన్ని పునస్కారించుకొని వేములవాడ పట్టణంలో మార్కండేయ నగర్ లోని సాయిబాబా ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శమి పూజలో పాల్గొన్నారు,ఈ సందర్భంగా జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి జమ్మిని పంచుతూ అలై బలై తీసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలిపారు,అనంతరం స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఇందిరమ్మ కమిటీలను వెంటనే వేయాలి



**అక్టోబర్ 12 ( మన వార్త )**రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడానికి ఇందిరమ్మ కమిటీలను వెంటనే వేయాలని నిర్ణయించి దానికి సంబంధించిన జివో ను శుక్రవారం నాడు జారీ చేసింది. ఈ జివో ప్రకారం గ్రామ పంచాయతి/ మునిసిపల్ వార్డు స్థాయి కమిటీల్లో సభ్యులుగా వేయడానికి మీరు మీ గ్రామ/ మునిసిపల్ వార్డు స్థాయి లో ముగ్గురి పేర్లను సూచించాలి. ఈ ముగ్గురిలో తప్పనిసరి గా ఒకరు బీసీ, ఇంకొకరు ఎస్సీ లేదా ఎస్టీ వర్గానికి చెందిన వారు ఉండాలి. మీరు ఈ ప్రకారంగా మూడు పేర్లను ఎంపిక చేసుకొని వాటిని రేపు ఉదయం 10 గంటల లోపుగా మీ మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు అందజేయాలని కోరుతున్నాము. మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆదివారం ఆ జాబితాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.. ఈ విషయంలో ఆలస్యం చేయకూడదని కోరుతున్నాను. జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఎమ్మెల్యే, జడ్చర్ల నియోజకవర్గం.

# పండగరోజున కూడా ఆగని అన్నదాన సేవలు

**-అన్నం పరబ్రహ్మ స్వరూపం..**
**-1266 రోజులుగా పేదలకు అన్నదానం...**
**-మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్...**




**వేములవాడ అక్టోబర్ 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1266 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున లక్ష్మీగణపతి కాంప్లెక్స్ ముందు రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద ఉన్న పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వర రావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, రామడుగు శిరీష సాయిచంద్ర దంపతులు, రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందాలి అనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని, ట్రస్టు ఫోన్ నం. 92469 39388 నంబరు ద్వారా సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు. నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ చల్లా సత్తయ్య, సగ్గు రాహుల్, పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తులను కలసి ఆప్యాయంగా పలకరించిన చల్మెడ



**కోనరావుపేట అక్టోబర్ 12 ( మన వార్త ప్రతినిధి ప్రదీప్)**
వేములవాడ నియోజకవర్గం కోనరావుపేట మండలం మల్కపేట గ్రామ ముద్దుబిడ్డ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు శనివారం విజయదశమి వేడుకలు స్వగ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి స్నేహితులను, గ్రామస్తులను ఆప్యాయంగా పలకరిస్తూ దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ వారితో కాసేపు ముచ్చటించారు. పండుగ వేళ సొంత గ్రామంలో దసరా పండుగ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ వేడుకలో వారితోపాటు కరీంనగర్ డైరీ చైర్మన్ రాజేశ్వర్ రావు, మల్కపేట, నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# నార్లపూర్ గ్రామంలో ఘనంగా దసరా ఉత్సవం



**నడికుడ అక్టోబర్ 12(మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్హా )**
హనంకొండ జిల్లా నడికుడ మండలం నార్లపూర్హా గ్రామంలోని ప్రజల సహకారంతో దసరా ఉత్సవం చాలా ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఉత్సవంలో పాల్గొన్న మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీలు, మరియు మాజీ వార్డ్ మెంబర్స్. మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల సమన్వయ కమిటీ సభ్యులు, మరియు మండల నాయకులు, గ్రామ కార్యకర్తలు మరియు వివిధ సంఘాల నాయకులు, గ్రామ సిబ్బందికి గ్రామ ప్రజలందరూ సహకరించడం జరిగింది.



# పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా ఆయుధ పూజ



**హన్మకొండ అక్టోబర్ 12(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** విజయదశమి పండుగను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అయిదు పూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిధిగా హాజరయి ఐదు భాండాగారం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దుర్గామాతకుతో పాటు ఆయుధాలకు పూజలు నిర్వహించారు. అనంతరం కార్యాలయం ఆవరణలోని శమీ వృక్షానికి పూజలు చేసి. అధికారులు, సిబ్బంది కి శమీపత్రాలను అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. చివరగా పోలీస్ కమిషనర్ య. టి విభాగంలో పోలీస్ కమిషనర్ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం వెస్ట్ జోన్ డీసీపీ రవీందర్, అదనపు డీసీపీలు సంజీవ్, సురేష్ కుమార్,ఏసీపీలు జితేందర్ రెడ్డి, మధుసూదన్, అనంతయ్య, సురేంద్ర,, ఆర్. ఐలు స్పర్జన్ రాజ్, శ్రీనివాస్, శ్రీధర్, చంద్రశేఖర్, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ తో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాల్లో ఎడ్ల బండిపై ఊరేగిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**వేములవాడ, అక్టోబర్ 12 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
దసరా ఉత్సవాలను పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధిలో ఎంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎడ్ల బండిపై స్థానిక శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎంతో ఉత్సాహంగా ఊరేగారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు వీధులలో ఎడ్ల కచ్చురంపై స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి అభివాదం చేసుకుంటూ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ప్రజలందరూ సంతోషంగా ఉండాలని దుర్గాదేవి అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, స్థానిక కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు,సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
విజయదశమి సందర్భంగా జిల్లా పోలీస్ సాయుధ దళ కార్యాలయంలో ఘనంగాఆయుధపూజ,వాహనపూజ,జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు,సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. పోలీస్ అధికారులు, సిబ్బంది చేసే ప్రతి పనిలో విజయం సాధించాలని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. శాంతిభద్రల పరిరక్షణలో నేరాల నియంత్రించడంలో జిల్లా పోలీస్ శాఖ ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు,దుర్గమాత కరుణాకటాక్షాలు జిల్లా పోలీసులకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించడం జరిగిందని, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకోవడం అలనాటి నుంచి వస్తున్న సంప్రదాయం సమాజంలో చెడును పారదోలెందుకు పోలీస్ విభాగం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్.ఐ లు మధుకర్,యాదగిరి, రమేష్ ,సి.ఐ లు కృష్ణ, శ్రీనివాస్, ఆర్.ఐ లు సాయికిరణ్, రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో రోజు అన్నదాన కార్యక్రమం




**వేములవాడ అక్టోబర్ 12 ( మన వార్త ప్రతినిధి డెబ్బేటి ప్రవీణ్ )**
దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 111వ రోజు కొడిమ్యాల వాస్తవ్యులు చల్ల రాజ్యలక్ష్మి జన్మదినాన్ని పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు మరియు అర్థియన్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు దసరా పండగ సందర్భంగా తాడురి మహేష్ అందించిన సహాయంతో మరియు శాశ్వత దాతలు నాగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు(భాను ఏజెన్సీస్)వారి మరియు సంవత్సర దాతలు తోట లక్ష్మి, పబ్బ విశాల పూర్ణిమ పవన్ దంపతులు, కొండ కనుకయ్య కళావతి దంపతులు, మల్కపురం ప్రశాంత్ మమత దంపతులు, గంగపురం భరద్వాజ్(సూరజ్ టైలర్), కూరగాయల శాన్వాయ్ మౌర్య, సహకారాలతో ఈ రోజు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పార్కింగ్ స్థలంలో 80మంది అన్నర్థులకు పేదలకు భక్తులకు అన్నదానంతో పాటు స్వీట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు తోట రాజేష్ అన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ ట్రస్ట్ తరుపున చేస్తున్న సేవ కార్యక్రమాలకు మి వంతు సహాయ సహకారాలు అందించాలనుకునేవారు ట్రస్టు నెంబర్ 8919376459,ను సంప్రదించాల్సి%శీ%దిగా కోరారు, ఇట్టి సేవ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎద్దండి రాజు, తాడురి మహేష్, కాసారపు తిరుపతి గౌడ్, తోట రాజేష్, తోట శ్రీకాంత్, ఉడుతాల జగన్, అల్గమ్ రాకేష్, బాలసాని భూమెష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపేట్ లో ఘనంగా దుర్గా నవరాత్రి వేడుకలు



**కుత్బుల్లాపూర్,అక్టోబర్,12,(మన వార్త)**
ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కెపి. వివేకానంద్దుం దిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేట్ నందు ఏర్పాటుచేసిన దుర్గా నవరాత్రి వేడుకలకు ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ శక్తికి స్వరూపమైన దుర్గాదేవిని కొలవడంతో చేపట్టిన ప్రతి కార్యంలో విజయం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాఘవేందర్ గౌడ్, నీలం రెడ్డి, ద్రోణాచారి, లింగం గౌడ్, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్,అక్టోబర్,12,(మన వార్త)**
దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లో నూతనంగా ఏర్పాటుచేసిన బాలాజీ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ అత్యాధునిక వసతులతో ఏర్పాటుచేసిన ఈ హాస్పిటల్ ప్రజాసేవయే పరమావధిగా పనిచేస్తూ దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ బాలాజీ కేతినేని, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాలాజీ రియల్ ఎస్టేట్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య



**అక్టోబర్ 12 మన వార్త ప్రతినిధి.**
తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో ఎర్రజెండా దగ్గర రేణు రెడ్డి మరియు మండల కృష్ణయ్య యొక్క నూతన శ్రీ బాలాజీ రియల్ ఎస్టేట్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ కత్తి హరికిషన్ రెడ్డి,దేవిడ్,చంద్రశేఖర్ రెడ్డి,శెట్టి రాజశేఖర్,కోల రమేష్,సోప్పరి శీను,శివయ్య సేటు,రఘుపతి రెడ్డి,పవన్ వాల్మీకి,చంద్రమౌళి,దేశముని రాములు,ఊరుకొండ రామచంద్రి,రవి,వెంకట్ రెడ్డి,కృష్ణాజి,మల్లేష్,శ్రీశైలం, గురువయ్య,కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషితో పాల్వంచ పారిశ్రామిక ప్రాంతంలో డయాలసిస్ సేవలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 12 ( మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ సామాజిక ఆరోగ్య కేంద్రం సి హెచ్ సి లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రం కిడ్నీ బాధితులకు వరంగా మారనుంది. ఖరీదైన వైద్యం ఉచితంగా అందనుంది. ఇప్పటివరకు డయాలసిస్ కేంద్రం అందుబాటులో లేకపోవడంతో కిడ్నీ బాధితులు భద్రాచలం. కొత్తగూడెం ఇల్లందు ప్రాంతాల్లో చికిత్స పొందుతూ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గారి కృషితో పారిశ్రామిక ప్రాంతంలో డయాలసిస్ సేవలు బుధవారం నుంచి అందుబాటులోనికి రానున్నాయి. సాధారణ రోజుల్లో 500 కి పైగా తరుణ వ్యాధుల సీజన్లో సిహెచ్సిలో ఓపి 1000 వరకు నమోదవుతుంది. మన్యం ప్రాంతం నుంచి వచ్చే వారిలో ఎక్కువగా కిడ్నీ సంబంధ వ్యాధులు బయటపడుతున్నాయి ఇప్పటివరకు పాల్వంచ పరిసర ప్రాంతాల్లో డయాలసిస్ సేవలు లేకపోవడంతో బాధితులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పటికే పాల్వంచ సిహెచ్సిలో చికిత్స కోసం 45 మంది కిడ్నీ రోగులు తమ వివరాలను నమోదు చేయించుకున్నారు. ఒక్కో బాధితుడికి వారంలో రెండు మూడు సార్లు చికిత్స అందించాల్సి ఉంటుంది. వైద్యులకు అందుబాటులో ఉంచారు.

# పోలీస్ స్టేషన్ లో ఆయుధ పూజ..



**జమ్మికుంట, అక్టోబర్ 12( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఆయుధపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.విజయదశమి పర్వదినంసందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్ లో సీఐ వరంగంటి రవి ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. వేదపండితులు ఆయుధాలకు, వాహనాలకు పూజలు చేసి సిబ్బందిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలు ,పోలీసులు ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమములో ఎస్సై ఆరోగ్యం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శమీ పూజ..



**జమ్మికుంట, అక్టోబర్ 12( మన వార్త ప్రతినిధి):** విజయదశమి దసరా పండుగ పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో గల జమ్మి మహావృక్షం వద్ద బ్రహ్మశ్రీ గొడవర్తి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో శమీ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గురుస్వాములకు వ్యాపారస్తులకు భక్తులకు అందరికీ ఆ దుర్గామాత అలాగే శ్రీ ధర్మశాస్త్ర కరుణాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని మన అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ కోరుకున్నారు.

# అనంతారంలో ఘనంగా దసరా ఉత్సవాలు




**ఇల్లంతకుంట అక్టోబర్: 12( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని అనంతారం గ్రామంలో దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి.డప్పు చప్పుల్లతో గ్రామ ప్రజలు ఊరేగింపుగా ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన జమ్మి చెట్టు దగ్గరకు వచ్చి అర్చకులు పూజలు చేశాక జమ్మి ఆకులు తెంపుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.చిన్నలు,పెద్దలు,యువకులు అలాయ్ బలాయ్ చేసుకుని ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,పుర ప్రముఖులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి నిమజ్జన వేడుకలు..



**జమ్మికుంట, అక్టోబర్ 12( మన వార్త ప్రతినిధి):** హిందువులకు ముఖ్యమైన పండుగలలో దసరా ఒకటి. తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు దసరా పండుగ వేడుకలు నిర్వహిస్తారు. శరత్నవరాత్రుల లో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం లో మహంకాళి యూత్ ఆధ్వర్యంలో విద్యుత్ కాంతులతో ,రకరకాల సిరిస్ బలుబులతో దేవీ మండపాన్ని సుందరంగా తీర్చి దిద్దారు. దుర్గా దేవి నిమజ్జన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.మహంకాళి యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి ని ప్రతిష్టించి తొమ్మిది రోజులు భక్తులకు వివిధ ఆకారం లో దర్శనం ఇవ్వగా భక్తులు విశేష పూజలు నిర్వహించారు. త్రిపుర సుందరి దేవి,గాయత్రి దేవి,అన్నపూర్ణ దేవి,లలితాదేవి, మహాచండి దేవి, మహాలక్ష్మిదేవి,సరస్వతి దేవి, దుర్గా దేవి,మహిషాసుర మర్ధిని దేవి గా తొమ్మిది రోజులు విశేష పూజలు అందుకున్న దుర్గ దేవిని నిమజ్జనం సందర్భంగా ఊరేగింపుగా నృత్యాలు చేస్తూ,ఆటపాటలతో ఉరేగింపుగా తీసుకెళ్లగా మహిళలు మంగళ హారతులతో దుర్గాదేవిని దర్శించుకున్నారు.

# ఆర్యవైశ్యులకు సేవ చేసే అవకాశం ఇవ్వండి




**-మాట ఇచ్చే వాడిని కాదు నిలపెట్టుకునే వాడిని..**
**-సిద్ధంశెట్టి వేణు..**
**వేములవాడ,అక్టోబర్ 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్ష ఎన్నికల ప్రచారం నేటి తో తెరపడింది. ఇన్ని రోజులుగా అధ్యక్ష పోటీ బరిలో ఉన్న అభ్యర్థులందరూ హోరాహోరిన ప్రచారం నిర్వహించారు. అధ్యక్ష బరిలో నిల్చున్న సిద్ధంశెట్టి వేణు స్థానిక ఆర్యవైశ్యుల మనసులో తనదంటూ ముద్ర వేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు జరిగే ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్ష పోటీ ఎన్నికల్లో స్థానిక ఆర్యవైశ్య సోదరీ సోదరీమణులందరూ బీరువా గుర్తుకే ఓటు వేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రానున్న రోజులలో ఎలాంటి స్వార్థం లేకుండా ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు. స్థానిక ఆర్యవైశ్యులు ఎలాంటి అపోహలకు గురికాకుండా తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఇన్ని రోజులు ప్రచారంలో తనకు సహకరించిన స్థానిక ఆర్యవైశ్యులకు, నాయకులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి రాకతో మురిసిన కొండారెడ్డిపల్లి



**అక్టోబర్ 12. మన వార్త ప్రతినిధి**
కొండారెడ్డిపల్లిలో ఘనంగా దసరా సంబరాలుదసరా పండగను స్వగ్రామంలో జరుపుకొన్న ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డిముఖ్యమంత్రి స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలుబతుకమ్మలు, బోనాలు,గజమాల,పూలవర్షంతో ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన గ్రామస్తులుతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్?రెడ్డి దసరా పండగను ఆయన స్వగ్రామమైన నాగర్?కర్నూల్? జిల్లా వంగూర్? మండలంకొండారెడ్డిపల్లిలో ఆనందోత్సాహాల మధ్య జరుపుకొన్నారు. ఈ సందర్భంగా శనివారం ప్రత్యేక హెలీకాప్టర్?లో తన స్వగ్రామమైన కొండారెడ్డిపల్లికి చేరుకున్న ఆయన ముందుగా ఓపెన్?టాప్? జీపులో అందరినీ పలకరిస్తూ ఉండగారంగురంగుల బతుకమ్మలతో,గజమాలతో,పూలవర్షం కురిపిస్తూ గ్రామస్తులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి ఓపెన్?టాప్? జీప్? దిగి అందరినీ పలకరిస్తూ ముందుకు కదిలారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో మొట్టమొదటిసారిగా స్వగ్రామానికి రావడంతో గ్రామస్తులు ఆనందోత్సాహాలతోఉప్పొంగిపోయారు.గ్రామపంచాయతీ కార్యాలయం ముందర ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలురూ.స్వామివారిదర్శించుకున్నారు.అనంతరం శనివారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి దసరా పండగ సందర్భంగా గ్రామశివారులోని జమ్మి చెట్టు దగ్గరికి చేరుకొని జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించి అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి హోదాలో మొదటిసారి దసరా పండగను స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో జరుపుకొనేందుకు ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి వెంట నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, స్థానిక ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునేదే దసరా పండుగ..



**-ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి..**
**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు....**
**-ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు......**
**కరీంనగర్ అక్టోబర్ 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
లోక కంతకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి సాధించిన విజయానికి, దుష్టశక్తులపై దైవశక్తుల గెలుపునకు ప్రతీకగా జరుపుకునేదే దసరా పండుగ అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం దసరా పండుగ, విజయదశమి పురస్కరించుకొని ప్రజలందరికీ వెలిచాల రాజేందర్ రావు శుభాకాంక్షలు తెలిపారు.చెడు ఎంత దుర్మార్గమైన, ఎంత శక్తిమంతమైనదైనా మంచితనమే అంతిమంగా విజయం సాధిస్తుందని తెలిపారు.ఆ జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, సిరిసంపదలతో విలసిల్లాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని పేర్కొన్నారు. దుర్గాదేవి దీవెనలు ఆశీస్సులు ప్రతి ఒక్కరీపై ఉండాలని రాజేందర్ రావు ఆకాంక్షించారు. తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశవ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకుంటారని వివరించారు. ఈ పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులందరూ ఒకచోట చేరి సామూహికంగా సంబురాలు జరుపుకోవడం తెలంగాణ సబ్బండ వర్గాల ఐక్యమత్యానికి నిదర్శనంగా నిలుస్తుందని చెప్పారు.జమ్మి ఆకు అందించి పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం, శుభ సూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణ ప్రాంత ప్రత్యేకతను చాటుతుందని పేర్కొన్నారు. తెలంగాణకు నిత్య విజయాలు కలిగేలా దుర్గాదేవి కృపాకటాక్షాలు ప్రజలందరీపై ఉండాలని రాజేందర్ రావు ఆకాంక్షించారు. ప్రతి ఇంటింటా ప్రజలు విజయదశమిని ఆనందోత్సా హాల మధ్య జరుపుకోవాలని సూచించారు.

# చరిత్ర సృష్టించిన టీమిండియా

# తొలి జట్టుగా వరల్డ్ రికార్డ్



**మన వార్త** బంగ్లాదేశ్‌తో మూడు టీ20ల సిరీస్‌ను కూడా టీమిండియా క్లీన్ స్వీప్ చేసింది. ఉప్పల్ వేదికగా శనివారం జరిగిన ఆఖరి టీ20లో సమష్టిగా రాణించిన టీమిండియా 133 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లో 6 వికెట్లకు 297 పరుగుల భారీ స్కోర్ చేసింది.సంజూ శాంసన్(47 బంతుల్లో 11 ఫోర్లు, 8 సిక్స్‌లతో 111) విధ్వంసకర సెంచరీతో చెలరేగగా.. సూర్యకుమార్ యాదవ్(35 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్స్‌లతో 75) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. చివర్లో రియాన్ పరాగ్( 13 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 34), హార్దిక్ పాండ్యా(18 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 47) మెరుపులు మెరిపించారు.బంగ్లాదేశ్ బౌలర్లలో తంజిమ్ హసన్ షకీబ్ మూడు వికెట్లు తీయగా.. ముస్తాఫిజుర్ రెహ్మాన్, మహ్మదుల్లా, టస్కిన్ అహ్మద్ తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యఛేధనకు దిగిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 164 పరుగులే చేసి ఓటమిపాలైంది. టౌహిడ్ హృదయ్(42 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 63 నాటౌట్) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. లిటన్ దాస్(25 బంతుల్లో 8 ఫోర్లతో 42) పర్వాలేదనిపించాడు.భారత బౌలర్లలో రవి బిష్ణోయ్ మూడు వికెట్లు తీయగా.. మయాంక్ యాదవ్ రెండు వికెట్లు పడగొట్టాడు. వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి తలో వికెట్ తీసారు.గోల్డెన్ డక్‌తో..298 పరుగుల భారీ లక్ష్యచేధనకు దిగిన బంగ్లాదేశ్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. ఇన్నింగ్స్ తొలి బంతికే బంగ్లాదేశ్ ఓపెనర్ పర్వేజ్ హొస్సేన్(0) గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. మయాంక్ యాదవ్ బౌలింగ్‌లో క్యాచ్ ఔటయ్యాడు. ఆ కాసేపటికే దూకుడు కనబర్చిన తంజిద్ హసన్(15)ను వాషింగ్టన్ సుందర్ ఔట్ చేయగా.. కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ షాంటో(14)ను రవి బిష్ణోయ్ పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి లిటన్ దాస్ రాగా.. పవర్ ప్లేలో బంగ్లాదేశ్ 3 వికెట్లకు 59 పరుగులు చేసింది.టౌహిడ్ హృదయ్, లిటన్ దాస్ ఇన్నింగ్స్‌ను ముందుకు



నడిపించారు. వీలుచిక్కిన బంతిని ఈ జోడీ బౌండరీకి తరలించింది. క్రీజులో సెట్ అయ్యేందుకు ప్రయత్నించిన ఈ జోడీని రవి బిష్ణోయ్ విడదీసాడు. హాఫ్ సెంచరీకి చేరువైన లిటన్ దాస్(42)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో నాలుగో వికెట్‌కు నమోదైన 53 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.టౌహిడ్ హాఫ్ సెంచరీ..ఆ కాసేపటికే మహ్మదుల్లా(8)ను మయాంక్ యాదవ్ ఔట్ చేయగా.. మెహ్‌దీ హసన్‌ను నితీష్ కుమార్ రెడ్డి, రిషద్ హొస్సేన్‌ను రవి బిష్ణోయ్ పెవిలియన్ చేర్చారు. ఓవైపు వికెట్లు పడుతున్నా.. మరోవైపు టౌహిడ్ హృదయ్ 35 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి విజయలాంఛనాన్ని పూర్తి చేశారు.


దసరా శుభాకాంక్షలు!!
ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం
ప్రతి నియోజకవర్గంలో
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్
11 అక్టోబర్, 2024న
కొందుర్గ్, షాద్‌నగర్ నియోజకవర్గంలో
తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు
గౌ॥ శ్రీ ఎ.రేవంత్ రెడ్డి గారిచే
శంకుస్థాపన కార్యక్రమం
నేడే రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి 28 స్కూళ్లకు శంకుస్థాపన
ప్రత్యేకతలు..
నాలుగు నుండి పన్నెండో తరగతి వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన
అత్యాధునిక వసతులతో దాదాపు 25 ఎకరాలలో ఒక్కో స్కూల్ నిర్మాణం
కుల, మత, వర్గ అంతరాలు లేని విద్యా సౌధం
డిజిటల్ స్మార్ట్ బోర్డులు, కంప్యూటర్ సెంటర్లు, 5 వేలకు పైగా పుస్తకాలతో లైబ్రరీలు
క్రీడలను ప్రోత్సహించేలా క్రికెట్, ఫుట్‌బాల్ గ్రౌండ్స్ & బాస్కెట్‌బాల్, టెన్నిస్ కోర్టులు
ప్రగతి పథం.. సకల జనహితం.. మన ప్రజా ప్రభుత్వం